సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

వానిజ్య పన్నుల అధికారి మరియు ఇతరులు

వర్సెస్

MK.ఇన్ వెస్ట్ మెంట్సు ప్రైవేట్ లిమిటెడ్

ఫిబ్రవరి 23, 1996

[B.P.జీవన్ రెడ్డి మరియు K.S.పరిపూర్ణన్, న్యాయమూర్తులు]

పశ్చిమ బెంగాల్ వాణిజ్య పన్నుల నియమాలు 1941.

నియమము 3 (66 a) – కొత్త పరిశ్రమలకు వాణిజ్య పన్నులు చెల్లించుట నుండి మినహాయింపు – కొన్ని రకములయిన ఉత్పత్తులకు తయారీదారు, వేరొక తయారుదారు యొక్క కంపెనీ యొక్క తయారీ చిహ్నాన్ని వాడుట – ఆ తయారీదారు వాణిజ్య పన్ను మినహాయింపునకు అర్హుడు కాదు అని నిర్ణయించుట – ట్రిబ్యూనల్, అట్టి నిర్ణయము కొన్ని ఉత్పత్తులకు మాత్రమే వర్తించునని ప్రకటించుట – కానీ, ట్రిబ్యునల్ తయారీదారు అన్ని ఉత్పత్తుల విషయములో కూడా మినహాయింపుకు అర్హుడని నిర్ణయించుట – అప్పీలునందు, తయారీదారు, వేరొక తయారీదారు యొక్క వ్యాపార చిహ్నాన్ని లేక బ్రాండ్ పేరును ఉపయోగించినట్లయితే, ఆ తయారీదారు మినహాయింపు ద్వారా పొందే లాభానికి అనర్హుడుగా ప్రకటించింది. కానీ, మిగతా ఉత్పత్తుల విశ్యంలో అతడు ఈ లాభాన్ని పొందుటకు అర్హుదని నిర్ణయించింది.

సివిల్ అప్పిలేట్ అధికారపరిధి: సివిల్ అప్పీలు నెం.3848/1996

పశ్చిమ బెంగాల్ పన్నుల ధర్మాసనము యొక్క కేసు నెం.RN-103/1992 లో 08.10.1993 తీర్పు నుండి ఈ అప్పీలు నివేదించబడింది.

అప్పీలుదారుల తరపున న్యాయదులు : శ్రీ H.N సాల్వే మరియు శ్రీ J.R దాస్

ప్రతివాదుల తరపున న్యాయవాదులు : శ్రీ PP త్రిపాఠి

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించింది:

ఇరువైపుల వాదనలు ఆలకించబడినవి.

అనుమతి మంజూరు చేయబడింది.

ఈ అప్పీలు పశ్చిమ బెంగాలు పన్నుల ధర్మాసనము యొక్క తీర్పుకు వ్యతిరేకముగా నివేదించబడింది. ప్రతివాది క్రొత్తగా ప్లై వుడ్ తయారీ పరిశ్రమను స్థాపించినాడు, ఇది పశ్చిమ బెంగాలు వాణిజ్య పన్నుల నియమాలు, 1941 నందలి 3 (66a) నియమము ప్రకారము, కొత్త పరిశ్రమ అయినందున వాణిజ్య పన్ను చెల్లింపు నుండి మినహాయింపు ఈయబడింది. ఏది ఏమయినా, అది తన యొక్క కొన్ని ఉత్పత్తులను "M/s. మెరినోప్లై" అనే; M/s. మెరినోప్లై మరియు కెమికల్స్ లిమిటెడ్" అనే వేరే కంపెనీ యొక్క ఉత్పత్తీ నామాన్ని ఉపయోగిస్తున్నది.

నియమము 3 (66 a) యొక్క వివరణ పై ఆధారపడి, వాణిజ్యపన్నుల అధికారులు ప్రతివాడికి అమ్మకపు పన్ను నుండి మినహాయింపు పొందుటకు ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి నిరాకరించినారు. ప్రతివాది పేర్కొన్న మినహాయింపుకు అర్హత లేని వేరొక తయారీదారు యొక్క వ్యాపార నామాన్ని ఉపయోగించుతున్నందువలన, ప్రతివాది మినహాయింపు కోరుటకు అనర్హుడని, వాణిజ్య పన్నుల అధికారులు పేర్కొన్నారు. కానీ, ధర్మాసనము మాత్రము 2:1 యొక్క అధిక భాగంతో తీర్పును ప్రతివాదులకు అనుకూలంగా వెలువరించింది. మరినోప్లై అనే వ్యాపార నామము తయారీదారు యొక్క అన్నీ ఉత్పత్తులకు ఉపయోగింపబడలేదని, కానీ దీన్ని యొక్క ఉత్పత్తుల యొక్క కొంత భాగానికి మాత్రమే వర్తింపచేసిందని పేర్కొన్నది. ఈ తీర్పు ద్వారా ఏది ఏమయినప్పటికి, ప్రతివాదుల యొక్క అప్పీలు పూర్తిగా అనుమతించబడి, తాను తయారు చేయుచున్న అన్నీ ఉత్పత్తులకు మినహాయింపు పొందుటకు అర్హులని పేర్కొన్నది. మనకు అవసరము ఉన్నంతవరకు నియమము 3 (66a) ఈ క్రింది విధంగా చదువబడుతుంది.

"Rule –3.

(667) (A) క్రొత్తగా స్థాపించబడిన చిన్న తరహా పరిశ్రమల ద్వారా అమ్మబడిన వస్తువులుకాని, వస్తువుల తరిగతులుగాని ఈ క్లాజుకు జోడించబడిన షెడ్యూలు Xలో చూపబడిన వస్తువులు తప్ప, మూడు సంవత్సర కాలములో తయారు చేయబడినవి; ఒక వేళ ఆ పరిశ్రమ కలకత్త పట్టణ ప్రాంతములో ; పశ్చిమ బెంగాల్ పట్టణ మరియు గ్రామీణ (ప్రణాళిక మరియు అభివృద్ధి) చట్టము, 1979 (పశ్చిమ బెంగాల్

చట్టము XIII ఆఫ్ 1979) యొక్క మొదటి షెడ్యూలులో వివరించబడిన విధంగా, లేదా అయిదు సంవత్సరముల వరకు ఒక వేళ పశ్చిమ బెంగాల్ నందు ఎక్కడో ఒక చోట స్థాపించబడినట్లయితే, దాని యందు తయారు చేయబడిన వస్తుతువుల మొదటి విక్రయ తేదీ నుండి ;

అయితే ఈ క్లాసు ప్రకారము ప్రయోజనాన్ని పొందే విక్రయదారుడు, ఈ విధంగా క్రొత్తగా స్థాపించబడిన చిన్న తరహా పరిశ్రమల యొక్క గణాంకాలు, ప్రతి దానికి వేరు వేరుగా నిర్వహించాలి; వాటి యొక్క అమ్మకపు రసీదులను, ఖాతా బిల్లులను నెంబర్ల వారీగా, ఆ పరిశ్రమ తయారు చేసిన వస్తువులకు అనుగుణంగా; మరియు దాని యొక్క యంత్ర సామగ్రికి సంబంధించిన కాగితములను, మరియు ఇతర వస్త్రాలను, తన యొక్క అమ్మకాలు ఈ క్లాజుకు అనుకూలంగా; తను స్థాపించిన పరిశ్రమ యందు తయారు చేయబడ్డాయని, అవి మినహాయింపుకు అర్హమైనవి అవి ఋజువు చేయుట కొరకు నిర్వహించాలి.

ఇంకా, ఏ అమ్మకముదారు అయితే ఈ క్లాజు ప్రకారము లాభాలను పొందాలనుకుంటాడో, అతను సంబంధిత అసిస్టెంటు కమిషనరు వారి నుండి ఫారము నెం.XXXVIA లో అర్హత ధృవ పత్రాన్ని పొంది ఉండాలి, ఆ కాల పరిమితి కొరకు, అందు పొందు పరిచిన సమయానికి కలిగి ఉండాలి.

చట్టము నియమము 4AA ను కూడా అనుసందానించింది.

**వివరణ:** ఈ క్లాజు యొక్క ప్రతిపాదన కొరకు "క్రొత్తగా ప్రారంభించబడిన చిన్న తరహా పరిశ్రమ అంటే, ఒక క్రొత్త పరిశ్రమ :

i).........................

ii)........................

iii).......................

iv)........................

v)...........................

(a)......................

(b)......................

vi) ఏ పరిశ్రమ అయితే, ఇప్పటికే స్థాపింపబడి దాని యొక్క ఉత్పత్తులకు ఒక వ్యాపార చిహ్నాన్ని ఉపయోగిస్తున్నదో, అట్టి చిహ్నాన్ని వాడదో

vii)..............................”

(పేపర్ బుక్ నుండి సంగ్రహించండి)

క్లాజు (vi) కు ఇవ్వబడిన వివరణ చాలా స్పష్టంగా మరియు సందేహాలు లేని విధంగా మలచబడింది. కొత్తగా స్థాపించబడిన చిన్న తరహా పరిశ్రమలు, ఏవైతే అప్పటికే స్థాపించబడిన పరిశ్రమల యొక్క వ్యాపార చిహ్నాన్ని లేదా వ్యాపార నామాన్ని ఉపయోగించదో, అట్టి వానికే వాణిజ్య పన్ను చెల్లిపు నుండి మినహాయింపు ఉంటుందని చెప్తుతుంది. ఈ విషయాల దృష్ట్యా ప్రతివాది పరిశ్రమ మినహాయింపు వలన కలిగే లాభాన్ని పొందజాలదు ఒక తయారీదారు తన యొక్క ఉత్పత్తిలో చిన్న భాగానికైన, ఇప్పటికే స్థాపించబడిన పరిశ్రమ యొక్క ఉత్పత్తి వ్యాపార చిహ్నాన్ని లేదా వ్యాపారనామాన్ని ఉపయోగించినట్టు ఈ మినహాయింప లాభాన్ని పొందటానికి అర్హత కోల్పోతుంది, కాబట్టి, ఈ వివరహను అక్షరసత్వంగా ఉపయోగించుట సహేతుకంగా ఉంటుందా అన్నది ఇచ్చట ప్రశ్న కాబట్టి ఈ నియమము యొక్క లక్ష్యము, మరియు ఉద్దేశ్యాన్ని, దాని యొక్క రూపొందించిన రీతిగా పరిగణలోనికి తీసుకొన్నట్లయితే, ప్రతివాడికి పైన పేర్కొన్న మినహాయింపు పొందటానికి, అది అంతకు ముందు స్థాపించిన పరిశ్రమ యొక్క వ్యాపార చిహ్నము, వ్యాపార నామాన్ని తన ఉత్పత్తికి ఉపయోగించినందువలన, అర్హత కోల్పోతుందని చెప్పవచ్చును, కానీ, ఇతర ఉత్పత్తులకు, వేటికైతే ఈ వ్యాపార చిహ్నాన్ని కాని వ్యాపారనామాన్ని కాని ఉపయోగించలేదో, అంతవరకు ఇది ఈ ఉపనియామము క్రింద పొందగలిగిన లాభాలను పొందవచ్చు. తాను తయారు చేసిన ఉత్పత్తులకు, ఇప్పటికే స్థాపింపబడిన పరిశ్రమల యొక్క వ్యాపార చిహ్నాన్నిగాని, వ్యాపారా నామాన్ని గాని ఉపయోగించలేదని నిరూపించుకొన వలసిన బాధ్యత, ఆ వస్తువు యొక్క తయారీదారుని పైన ఉంటుంది.

ఈ విధంగా అప్పీలును అనుమతిస్తూ, క్రింది ధర్మాసనము యొక్క ఉత్తరువు కొట్టివేయబడినది.

అప్పీలు అనుమతించబడింది.